# 10.3.2017న ఛలో రాజ్ భవన్/కలెక్టరేట్

బి ఎస్ ఎన్ ఎల్ యూనియన్ల, అసోసియేషన్ల సమైక్య పిలుపు

డిమాండ్స్

**1.బిఎస్ఎన్ఎల్ ను వ్యూహాత్మక అమ్మకానికి పెట్టాలని నీతి ఆయోగ్ చేసిన సిఫార్సు అమలుపై ప్రధానమంత్రి కార్యాలయం డిఓటి కి రాసిన లేఖను ఉపసంహరించాలి**

**2. బిఎస్ఎన్ఎల్ కు 4 జి స్పెక్ట్రమ్ ను ఉచితముగా కేటాయించాలి.**

**3. సబ్సిడియరీ టవర్ కంపెనీ ఏర్పాటును విరమించాలి.**

**4. రిలయన్స్ జియో కి అనుచిత రాయితీలివ్వటం విరమించాలి.**

పై నాలుగు డిమాండ్స్ కోసం బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులు రాష్ట్ర కేంద్రాలలో గవర్నర్ వద్దకు, జిల్లా కేంద్రాలలో కలెక్టరేట్ల వద్దకు 9.3.2017న ప్రదర్శనలు నిర్వహించి మెమోరాండం సమర్పించాలని బిఎస్ఎన్ఎల్ ఉద్యోగుల, అధికారుల యూనియన్ల, అసోసియేషన్ల ఐక్య వేదిక పిలుపునిచ్చింది. ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణా రాష్ట్రాలలో 9.3.2017న శాసన మండలికి గ్రాడ్యుయేట్ మరియు ఉపాధ్యాయ నియోజక వర్గాలనుండి ఎన్నికలున్నందున మన సర్కిల్ లో ఈ కార్యక్రమాన్ని 10.3.2017న నిర్వహించాలని నిర్ణయించటం జరిగింది.

కాబట్టి 10.3 2017న ____________ గంటలకు ________ నుండి ప్రారంభమై ______ వరకు జరుగు ప్రదర్శనలో పాల్గొని జయప్రదము చేయవలసినదిగా బి ఎస్ ఎన్ ఎల్ ఉద్యోగులు, అధికారులు అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాము.

**రోజుకు ఒక గంట అదనముగా పని చేయండి- బి ఎస్ ఎస్ ఎల్ వినియోగదారులను, ఆదాయాన్ని పెంచండి**

మార్చి 31 వరకు రోజుకి ఒక గంట అదనముగా పని చేసి బిఎస్ఎన్ఎల్ వినియోగదారులను, ఆదాయాన్ని పెంచాలని బి ఎస్ ఎన్ ఎల్ ఉద్యోగులకు, అధికారులకు యూనియన్ల, అసోసియేషన్ల ఐక్య వేదిక పిలుపునిచ్చింది. ఈ నిర్ణయాన్ని బిఎస్ఎన్ఎల్ సిఎండి కి తెలియజేసింది. మార్చి 2017 లో ల్యాండ్ లైన్స్, బ్రాడ్ బ్యాండ్, ఎఫ్ టి టి హెచ్ లో 10 శాతం పెరుగుదలని సాధించాలని సిఎండి విజ్ఞప్తి చేశారు. ఇదే విధముగా మొబైల్, ఈబి తదితరాలలో కూడా పెరుగుదల సాధించాలని అన్నారు. ఇందుకు పని చేయాలని సిజిఎం లకు లెటరు రాశారు. మేనేజిమెంటు, ఉద్యోగులు, అధికారులు అందరూ కలిసి మార్చి నెల అంతా పని చేసి ఈ లక్ష్యాన్ని సాధించాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

**అభినందనలతో**

## బి ఎస్ ఎస్ ఎల్ ఉద్యోగుల/అధికారుల సంఘాల ఐక్య వేదిక,

## ____________________ జిల్లా